RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 251 | సెప్టెంబర్ 05, 2025 | వెల : రూ.3-00



ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్

4లో..



# 7 ఆకాశంపై అనుమతులు.. బోర్డుపై '7'..!

- సదరు ప్రైవేటు పాఠశాల సంగతి వేరు?
- ఆఫీసర్లు సదరు స్కూల్‌ను పట్టించుకోరా?

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

విద్యా శాఖ తీరు ఎంత వింతగా ఉంటుందో చెప్పేందుకు ఉదాహరణే ఈ పాఠశాల అని చెప్పొచ్చు. సదరు ప్రైవేటు స్కూల్‌కు అనుమతులు లేవు. అయినా ప్రస్తుతం బడి నడుస్తున్నది. అయితే, సదరు విద్యాలయానికి ఇప్పుడున్న పేరుతో కాకుండా మరో పేరుతో అనుమతులున్నాయి. అదేంటి? అని ఆశ్చర్యపోతున్నారా? ఔను.. మీరు చదివింది నిజమే.. ప్రస్తుతం పాఠశాలలో చదివే విద్యార్థులు తమ స్కూల్ పేరును ఓ రకంగా రాసుకుంటే.. వారికి వచ్చే సర్టిఫికెట్లలో మాత్రం మరో పేరు ఉంటుంది. ఎందుకంటే ప్రస్తుతం నడుస్తున్న స్కూల్‌కు పర్మిషన్స్ లేవు. ఆకాశం నుంచి ఊడిపడ్డట్టుగా తమ సర్టిఫికెట్లలో తమకు తెలిసిన, ప్రస్తుతం చదువుతున్న స్కూల్ పేరు కాకుండా వేరే సంఖ్య గల పేరు ఉంటుందన్న సంగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు తెలుసో.. తెలియదో.. మరి.. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నగర శివారులో విద్యను వ్యాపారంగా మార్చి.. మరొక పేరుతో నడుపుతున్న సదరు ప్రైవేటు పాఠశాలపై తగు చర్యలకు విద్యా శాఖ అధికారులు ఎందుకు మొగ్గు చూపడం లేదో తెలియడం లేదు. నిబంధనల ప్రకారం..విద్యా సంస్థల పేర్లకు ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈ-టెక్నో వంటి పేర్లు తగిలించకూడదు. కానీ, సదరు ప్రైవేటు పాఠశాల బోర్డుపైన తోకపేరు తగిలించుకుని మరీ స్కూల్ నడుపుతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలువురు అడుగుతున్నారు. వెంటనే ఆఫీసర్లు స్పందించాలని, సదరు పాఠశాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## వీధి కుక్కలతో భయం.. భయం

- బెంబేలెత్తుతున్న చిన్నారులు, వృద్ధులు

**వేద న్యూస్, కరీమాబాద్:**

ఇంట్లో నుంచి బయటికి అడుగు పెట్టాలంటే బాబోయ్.. కుక్కలు అంటూ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కాలనీల్లో గుంపులు, గుంపులుగా తిరుగుతున్న కుక్కలతో చిన్నారులు, వృద్ధులు భయాందోళనలకు గురవుతున్న సంఘటనలు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చోటుచేసుకుంటున్నాయి. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 40 వ డివిజన్ లో ఎటు చూసినా కుక్కలు గుంపు కనబడుతోంది. కరీమాబాద్ రామస్వామి గుడి వీధి లైన్లో ఒంటిరిగా వెళ్లాలంటేనే కాలనీవాసులు జంకుతున్నారు. ఉదయం వేళ స్కూల్ ఆటోల కోసం కాలనీల్లో విద్యార్థులు వేచి ఉంటున్న సందర్భంలో కుక్కల గుంపును చూసిన విద్యార్థులు భయపడుతున్నారు. కావున మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే కుక్కల బారి నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## వెంకట్రావు, బాపురావులపై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి..!

**వేద న్యూస్, కరీంనగర్:**



లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని మాట్లాడిన తెల్లం వెంకట్రావు సోయం బాపురావులపై రాజద్రోహం కేసు నమోదు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకుడు గుగులోతు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి వినతి పత్రం సమర్పించారు. ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పిటిషన్ వేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసపూరితమైన కుట్ర ఉందని గిరిజన సంఘాల నాయకులు అన్నారు. భారత రాజ్యాంగం రిజర్వేషన్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టీ జాబితాలో కలపడం జరిగిందన్నారు. అన్నదమ్ములలా కలిసిమెలిసి ఉన్న లంబాడి, కోయ జాతుల మధ్య రాజకీయ పబ్బం గడుపుకోవడానికి విభేదాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీ కేంద్రం తీసుకురావాలని ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న లంబాడీలు అడ్డుకొగ ఫార్మాసిటీ కేంద్రం ప్రతిపాదన వెనకకు తీసుకున్నారన్నారు. ఈ విషయాన్ని మనసులో

మిగతా 3వ పేజీలో..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటమండలములోని పెద్దలింగపూర్ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈరో జు జిల్లా వైద్య అధికారిని డి ఎం హెచ్ ఓ. ఆకస్మిక తనిఖీ చేశారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజువారి హాజరు పట్టిక తో పాటు రోజు ఆసుపత్రికి వచ్చి ఓపి వివరాలు అలాగే ఆరోగ్య కేంద్రం ఆవరణ లో పారిశుధ్యం పై నీటి సరఫరా ముక్యంగా నీరు నిల్వ ఉన్న దానిని శుభ్రంగా చేసి అక్కడ బ్లీచింగ్ చల్లి ఆరోగ్య కేంద్రంలో ఎలాంటి పారిశుధ్యం .మురికి.అలాగే ఇతర సమస్యలు ఉండకుండా చూడాలని అన్ని ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించాలని మరియు మండలములోని దాచారం గ్రామ ఏ ఎన్ ఎన్ సెంటర్ ను పరిశీలించారు. వైద్య సిబ్బంది తో డి ఎం హెచ్ ఓ. రజిత సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్, డిఐఓ అలాగే పిఓఎన్ సి డి.డాక్టర్ రామక్రిష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల ధర్నా



**వేద న్యూస్, వీర్నపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో యూరియా కొరతను నిరసిస్తూ గురువారం రైతులు ధర్నాకు దిగారు. మండల కేంద్రంలోని మహిళా సంఘం ఆధ్వర్యంలో యూరియా సగం లోడ్ వచ్చింది. విషయం తెలుసుకున్న రైతులు అక్కడికి భారీ సంఖ్యలో చేరుకోవడంతో కంపెనీని రేపటికి వాయిదా వేశారు. దీంతో ఆగ్రహి ంచిన రైతులు ఎల్లారెడ్డిపేట మరిమడ్ల ప్రధాన రహదారిపై బైఠాయి ంచారు. యూరియా సమకూర్చడంతో వ్యవసాయ అధికారులు విఫల మయ్యారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులకు పలువురు బరాస నాయకులు మద్దతు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందిని నియమించాలి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పడకల సంఖ్యకు అనుగుణంగా శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని తక్షణమే నియమించాలంటూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. సిఐటియూ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్‌కు లేఖ అందజేసి, ఆసుపత్రి ముందు సిబ్బంది నిరసన తెలిపా రు. ఈ సందర్భంగా కోడం రమణ మా ట్లాడు తూ..ప్రస్తుతం ఆసుపత్రిలో 330 పడక లు ఉండగా, ప్రభుత్వ నిబంధనల ప్రకా రం కనీసం 150 మంది సిబ్బంది (100 పడకలకు 45 మంది చొప్పున) ఉండా లని స్పష్టం చేశారు. అయితే కేవలం 77 మంది మాత్రమే పని చేస్తుండటంతో సిబ్బందిపై రెట్టింపు పని భారం పడుతూ, అనారోగ్యాలు, ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా కలెక్టర్ సహా అధికారులు సిబ్బందిని నియమి స్తామని హామీ ఇచ్చినా అమలు జరగలే దని ఆయన మండిపడ్డారు. సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ వారం రోజుల్లో అదనపు సిబ్బందిని నియమించి భారం తగ్గిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. హామీని గౌరవించి వారం రోజుల్లో సిబ్బందిని నియమించకపోతే, సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాగమణి, భాగ్య, లత, సుజాత, జయ, తిరుపతి, రవి, లావణ్య, లలిత, మమత, స్నేహ, రంగయ్య, రమ, పుష్పలతతో పాటు పలువురు శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు సిబ్బంది పాల్గొన్నారు.

**రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా డ్రామా**

- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

2లో..

## నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్ష

**వేద న్యూస్, జమ్మికుంట :**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించే గణపతి నిమజ్జనం ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనంలో ఎక్కడ కూడా లైట్స్ లేవని, గుంతలు ఉన్న చోట చిప్స్ నింపాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని గుండ్ల చెరువు, నాయిని చెరువు, ధర్మారం చెరువు, రామన్నపల్లి చెరువు, కొత్తపల్లి చెరువు ప్రాంతంలో లైట్స్ ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కాకతీయ హాస్టల్, అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్ లాంటి ప్రాంతాలలో మినరల్ వాటర్ డ్రమ్ పై కొత్త క్లాత్ తో కప్పి.. గ్లాస్ నీరు ప్రజలకు అందించాలని ఆదేశి ంచారు. ఈ నిమజ్జనంలో బాధ్యత లేకుండా పని చేసిన చొ కటిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, టిపిబివో దీపిక , శానిటరీ ఇన్ స్పెక్టర్ మహేష్, సదానందం లతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

వేద న్యూస్

శుక్రవారం సెప్టెంబర్ 05, 2025

# రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా డ్రామా

**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**వేద న్యూస్, శాయంపేట:**

గత ప్రభుత్వంలో వరి వేస్తే ఉరే అన్న నాయకులు నేడు రైతు సమస్యలపై మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ సమస్యలు, నానో యూరియా వాడకం కోసం యూరియా కొరత ఏర్పడిందని అన్నారు. కానీ రాజకీయ లబ్ధి పొందడం కోసం రైతులను అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హితవు పలికారు. తాలు,తేమ పేరుతో దోచుకోవడంతో పాటు రైతులపై అక్రమ కేసులు పెట్టించిన హీన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో శాయంపేట పిఎసిఎస్ లో లక్షల్లో జరిగిన అవినీతి జరిగిందని అధికారులు నోటీసులు ఇచ్చారు అని హేద్దేవా చేశారు. వెంకటరమణా రెడ్డి కి నిజంగా రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే అవినీతి సొమ్మును రికవరీ చేయించి చిత్తశుద్ధి చాటుకోవాలని సవాల్ విసిరారు. ధర్నా పేరుతో డ్రామాలు చేసి, ఇష్టాను రీతిగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత సీజన్ లో మండలంలో వెయ్యి టన్నుల యూరియా పంపిణీ చేస్తే ఈ సీజన్లో ఇప్పటికే సుమారు పదమూడు వందల టన్నుల యూరియా పంపిణీ జరిగిం దని అన్నారు. పెద్ద రైతులు యూరియా బస్తాలు నిల్వ చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులకు బస్తాల కొరత ఏర్పడుతుందని, నిల్వ చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేసి ,సన్నవడ్లకు బోనస్ ఇచ్చిందని గుర్తు చేశారు. తమ ఉనికిని చాటుకోవడానికి టిఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలు నమ్మొద్దని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చల్లా చక్రపాణి, మారేపల్లి రవీందర్, చిందం రవి ,వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, అబ్బు ప్రకాష్ రెడ్డి ,శానం కుమారస్వామి, రాజకుమార్,రాజు ,మార్కండేయ, శంకర్, రమేష్ ,చంద్రయ్య, బాసని రవి ,భాస్కర్ ,శంకరాచారి కట్టయ్య, సాదు నాగరాజు ,రాము ,కుమారస్వామి ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంవైఎస్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో ఏయంవైఎస్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలి సభ్యులు మాట్లాడుతూ యూత్ సభ్యులు, మహిళలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చెప్పట్టడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. అదే విధంగా భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగిందని అన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తుల సహకారం సేవభావం వలన ఈ కార్యక్రమం మరింత వైభవంగా జరిగిందని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఎఎంవైఎస్ మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, మాజీ ఎంపీటీసీ ఫోనుకంటి వేంకట్, దోస నర్సయ్య, గుజ్జరి ప్రకాష్,తుమ్మల ఆనందం, తదితరులు పాల్గొన్నారు.



# నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన సీపీ



**వేద న్యూస్, చొప్పదండి :**

చొప్పదండి మండల కేంద్రంలో నవోదయ స్కూల్ ఎదురుగా గల ఎస్ఆర్ఎస్పి కాలువ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ప్రాంతాన్నీ గురువారం రోజు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆరోగ్య శాఖ వారు ఒకరికొకరు సమన్వయం తో పని చేస్తు వినాయక నిమజ్జనంలు ప్రశాంతంగా జరిగేటట్టు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐ నరేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, మరియూ ఇతర శాఖల సిబ్బంది, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదనీ, డాక్టర్లను, ఇంజనీర్లను, మేధావులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేననీ సర్వేపల్లి రాధాకృష్ణన్ ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని ఉత్తమ పౌరులుగా రాణించాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి అన్నారు. రోజున జాతీయ సేవా పథకం మరియు సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. గురువులను శాలువాలతో సన్మానం చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ బాల్యం నుంచే కష్టపడి చదివి ఆచార్యులుగా రాణించి ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని , భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా సేవలందించారనీ, "భారతీయ తత్వశాస్త్రం" పుస్తకం రచించారనీ, జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. గ్రాడ్యుయేట్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిలాంటి మేధావుల జీవితాలను విద్యార్థులు చదువాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. పద్మావతి, గ్రాడ్యుయేట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిలుముల జయవర్ధన్, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ గజ్జెల గంగాధర్, అధ్యాపకులు క్యాతం సత్యనారాయణ, వాసరవేణి. పర్శరాములు ,మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క,బుట్టకవిత ,అనుముల రవిచంద్ర,జ్యాతోతు శ్రీను, వెల్దండి సౌమ్య, అగోలం గౌతమీ బోధనేతర సిబ్బంది విమల్ కుమార్,ఎం.డి తాజోద్దీన్, షాహీన సుల్తానా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ,అన్నదానం

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో రెడ్డి రైతు గణేష్ మండపం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధల తో కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమ ంలో సూదిరెడ్డి రాజిరెడ్డి, సర్వారెడ్డి, బారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బారెడ్డి రామచంద్రం రెడ్డి,వంగపల్లి భూపతి రెడ్డి, బీరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సూదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీరెడ్డి మల్లారెడ్డి, సూదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బీరెడ్డి బుచ్చిరెడ్డి, కాసర్ల భాస్కర్, నలువాల రాజిరెడ్డి, బోడ్డ సతీష్, దుర్గంటి బాల్ రెడ్డి,కే. బ్రహ్మం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పనులు పునః ప్రారంభం

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బైపాస్ రోడ్ లో సిసి రోడ్డు పనుల తో పాటుగా...డ్రైనేజీ నిర్మాణం పూర్తిగా స్తంభించిపో యింది. దీంతో చాలామంది వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వర్షాలు తగ్గడంతోవెంటనే మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సిసి రోడ్డు పనులతో పాటుగా, డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.వారి ఆదేశాల మేరకు వినాయక నవరాత్రోత్సవాల భాగంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు మరమత్తులను ఇల్లంతకుంట మాజీ ఎంపీపీ. ఉట్కూరు వెంకటరమణారెడ్డి. ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మామిడి సంజీవ్,చిట్టి.ప్రదీప్.రెడ్డి,కేతిరెడ్డి నవీన్ రెడ్డి,రెడ్డి అమరేందర్ రెడ్డి,కంకణాల రాంప్రసాద్ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రారంభించారు . ప్రజలకు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జెసిబి లతో ట్రాక్టర్లతో మట్టిని చదును చేస్తూ మరమ్మతులు చేపట్టారు. కొద్ది రోజుల్లోనే పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణం తో పాటుగా డ్రైనేజీ నిర్మాణం పూర్తవుతుందని ప్రజలందరూ కూడా కొంత సహకరించాలని వారు కోరారు.మండల కేంద్రంలో భారీ వర్షాలతో పలు రోడ్లు కావడంతో తక్షణ మరమ్మత్తులుగా మట్టి కుప్పలను, మోరంకుప్పలను, పోసి చదును చేయించడం జరిగిందని, మాజీ ఎంపీపీ ఉట్కూరు వెంకట రమణారెడ్డి తెలిపారు. వినాయక నవరత్రోత్సవాలు పూర్తిచేసుకుని ,నిమజ్జనం శోభయాత్రను ప్రజలందరూ , యువకులు, వినాయక మండప నిర్వహకులు, ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జరుపుకోవాలని వారు కోరారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం :**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా తరగతులు బోధించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులను మాజీ ఎంపీటీసీ పొనకంటి వెంకట్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, పొనకంటి వెంకట్, శివారెడ్డి, గణేష్, గడ్డం గంగారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణంరాజు, రజిత, నవత, శరణ్య, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి




**వేదన్యూస్, వీర్నపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో గురువారం బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు బీడీ కార్మికుల సంఘం తెలంగాణ బీడీ,సిగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక స్తూపం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ తీసి అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగింది .ఈ సందర్భంగా నాయకురాలు సూరం పద్మ మాట్లాడుతూ బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో 4000 రూపాయలు పింఛన్ ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, 1000 బీడీలకు 800 రూపాయల వేతనం ఇవ్వాలని అన్నారు 200 బీడీల కట్టింగ్ యాజమాన్యం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ తో సంబంధం లేకుండా పింఛన్ ఇవ్వాలని అన్నారు. నాణ్యమైన ఆకు,తాంబకు ఇవ్వాలని అన్నారు,బడి కార్మికుల పిల్లలకు రావాసిన ఫెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలో ఏసీ హాస్పటల్ ఏర్పాటు చేయాలనీ అన్నారు ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమనికి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మద్దత్తు తెలిపారు.నాయకులు సురేష్ ,ప్రధాన కార్యదర్శి సులోచన అధ్యక్షురాలు లాస్య,జమున ,నవనీత,అన్నారం లక్ష్మి,సుజాత, రేణుక,లింబావ్వ,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**వేద న్యూస్,శాయంపేట:**

శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలోని సి యస్ ఐ బి జె యం ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్ జూన్ చేరియన్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి వేడుకలను ప్రారంబించారు. ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గురువులను ఎప్పుడూ గౌరవించుకోవాలని, వారి త్యాగ పూరితమైన బోధలను అనుసరించి మంచి జ్ఞానవంతులుగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను సన్మానించి బహుమతులను అందించారు .ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు రాజునాయక్, రాజన్న, బిజయ్, సామెల్, ప్రవళిక, శైలజ, ఉమ, శృతి, జెస్విన్, లిబి , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచకుంటే తాడోపేడో తేల్చుకుంటాం

**- ఈనెల 8న చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి - కందుకూరి సోమన్న మాదిగ పిలుపు**



**వేద న్యూస్, హనుమకొండ :**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులు, వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెన్షన్ డబ్బులు పెంచి ఇవ్వాలని ఎంఆర్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ డిమాండ్ చేశారు. గురువారం హరిత కాకతీయ హొటల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడారు. ఈనెల తొమ్మిదిన జరుగు చలో హైదరాబాద్ కార్యక్రమం ఉపరాష్ట్రపతి ఎన్నిక ఉన్నందున వాయిదా వేయడం జరిగిందని దాని స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచి ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కార్యచరణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ కార్యాచరణలో భాగంగా ఈనెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం వేలాదిమంది వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులతో ముట్టడిస్తామని , మరియు ప్రతి మండల ఎమ్మార్వో కార్యాలయాన్ని వేలాదిమంది పెన్షన్ దారులతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 20 న హైదరాబాద్ నుండి మొదలుకొని కోదాడ వరకు జాతీయ రహదారి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. హనుమకొండ జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరి మార్చుకొని వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని అన్నారు. ఈ నెల 8న జరిగే జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయడం కోసం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు వేలాదిమందిగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ యువసేన జాతీయ నాయకులు చాతల్ల శివ మాదిగ , వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సింగారపు స్వామి మాదిగ , ఎంఎస్పి పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ ,జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ , మాట్ల వెంకటస్వామి మాదిగ, జిల్లా కార్యదర్శులు తిప్పరపు మల్లేశం మాదిగ, శనిగరపు రవీందర్ మాదిగ , విహెచ్పిఎస్ జిల్లా నాయకులు పోలేపాక ప్రభాకర్ మాదిగ , వీహెచ్పీఎస్ మహిళ నాయకురాలు సింగారపు రజిత , బోయిని సంపత్ ముదిరాజ్ వివిధ మండలాల అధ్యక్షులు గోవిందు రవి కుమార్ మాదిగ , చింత అశోక్ మాదిగ , బొక్క రాజేష్ మాదిగ , నద్దునూరి రఘు మాదిగ , సొంపెల్లి అన్వేష్ మాదిగ , తుడుం వెంకటేష్ మాదిగ , మరియు ఆయా మండలాల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విహెచ్పిఎస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకట్రావు, బాపురావులపై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి..!

పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లను కలుపుకొని లంబాడీలను అనగద్రొక్కడానికి కుట్రపన్నారన్నారు. 1976 సంవత్సరంలో అప్పటికేంద్ర ప్రభుత్వం బంజారాలను ఎస్టిగా గుర్తించి ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని, అది అనేక దశాబ్దాల పోరాటం చారిత్రక హక్కుగా లభించిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం శాంతియుతంగా బ్రతుకుతున్న గిరిజనుల మధ్య గొడవలు సృష్టించి వారి రాజకీయ ప్రయోజనాల కోసం లంబాడి ప్రజల పైన విషం కక్కుతున్నారన్నారు. దీనిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ లంబాడీలు చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని దీనిని ఎవరు కూడా వ్యతిరేకించరని బంజారా జాతుల పక్షాన, గిరిజన జాతి పక్షాన బిజెపి నిలబడుతుందన్నారు. లంబాడీలు చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బంజారా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ భూక్య తిరుపతి నాయక్, గుగులోతు రాజు నాయక్, గుగులోతు రవీందర్ నాయక్, సదానందం నాయక్,గుగులోతు లక్పతి నాయక్, రాజన్న నాయక్, రాజ్ కుమార్ నాయక్, ముఖ్య రమేష్ నాయక్, లకావత్ రవీందర్ నాయక్ తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

# దేశ సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

- ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ తగ్గింపు
- ప్రధాని మోదీ నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్న దేశ ప్రజలు
- భారీగా తగ్గనున్న ధరలు
- మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు సాగుతున్నారని, ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జిఎస్టి ధరలను భారీగా తగ్గించడం హర్షనీయమని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. దేశంలోని ప్రజల ఆరోగ్య భద్రత, మధ్యతరగతి కుటుంబాలకు అన్ని విధాలా లబ్ధి చేర్చేల ప్రధ్యానత మోదీ, ఆర్థిక శాఖ మాత్యులు నిర్మల సీతారామన్ జీఎస్టీ వారీగా తగ్గించడాన్నే స్వాగతిస్తూ గురువారం కేంద్రానికి కృతజ్ఞతగా వరంగల్లో బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్‌కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు తో వ్యక్తిగత జీవిత బీమా, ఆరోగ్య బీమా, ఫ్లోటర్ పాలసీలు, సీనియర్ సిటిజన్ పాలసీల ప్రీమియంపై జీఎస్టీని పూర్తిగా రద్దఅయినట్టు పేర్కొన్నారు. వ్యాపారులకు జీఎస్టీ రిజిస్ట్రేషన్, రిటర్నుల ఫైలింగ్, రీఫండ్ ప్రక్రియలను సులభతరం కావడమే కాక, మానవ శ్రమ అవసరమయ్యే పరిశ్రమలను ప్రోత్సహించేలా చర్యలు కేంద్రం తీసుకోవడం ఆనందంగా ఉందని గంట రవికుమార్ పేర్కొన్నారు. ఓవైపు అమెరికా కుట్రపూరి తంగా భారతదేశ పై సుంకాల భారం మోపుతున్న నరేంద్ర మోడీ దేశ ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం జీఎస్టీ ని గణనీయంగా తగ్గించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ప్రధాని మోదీ తన దౌర్యంతో ప్రపంచ దేశాల్లో భారత దేశ ఔన్నత్యాన్ని ప్రతిభను చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, గోగికార్ అనిల్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఏరుకుల రఘునారెడ్డి, జిల్లా కోశాధికారి కూచన క్రాంతి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగొల్ల భరత్ వీర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, అపురూప రజనీష్, తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్, బిజెపి నాయకులు అంకాల జనార్ధన్, అల్లి అజయ్, జెట్లింగ్ శివప్రసాద్, కందుకూరి శ్రీనివాస్, కందగట్ల మల్లికార్జున్, పనికేలా శ్రీనివాస్,నలివేల సతీష్, మహిళా మోర్చా నాయకురాలు పబ్బ ఉమాదేవి, కూరతోట రాజేశ్వరి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాగృతి మట్టి గణపతికి అవార్డు




**వేద న్యూస్, వరంగల్:**

హనుమకొండ లోని నయీమ్ నగర్ లోని జాగృతి కాలనీ, లోటస్ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా మట్టి గణపతి కి రెండో బహుమతి లభించింది. గణపతి నవరాత్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణపతి మండపాల నిర్వాహకులకు కాళోజి కళాక్షేత్రంలో బహుమతుల ప్రదానం గురువారం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా నిర్వాహకులు ఈ అవార్డు అందుకున్నారు. అధ్యక్షులు అంచూరి విజయకుమార్ ,కార్యదర్శి బింగి సతీష్ , లోటస్ కాలనీ, జాగృతి కాలనీ అధ్యక్షులు నల్ల సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు కర్ర రాజా మల్లారెడ్డి , దోనకొండ రమణారెడ్డి, గుజ్జుల రమణారెడ్డి , కర్ర రమణారెడ్డి , మాధవ రెడ్డి , శనిగరపు విజయ్ కుమార్ తదితర ప్రముఖులు, కాలనీవాసులందరూ ప్రత్యేకంగా పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి
- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఎసిపి శ్రీనివాస్ జి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనానికి అవసరమగు జేసీబీలు, క్రేన్లు, బ్లేడ్ ట్రాక్టర్ లు అవసరమగు చోట ఏర్పాట్లు చేయాలని, మున్సిపల్ సిబ్బంది, పలువురు అధికారులకు సూచనలు చేశారు. ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనం నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరెంట్ ఏఈలు, మేనేజర్ జి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యాలయాలలో సీట్లు సాధించాలి

**- ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ బీరయ్య**



**వేద న్యూస్, జమ్మికుంట:**

గ్రామీణ విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ వంటి సాంకేతిక విద్యాలయాలలో సీట్లు సాధించాలని ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ బీ. బీరయ్య అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ అధ్యక్షతన విద్యార్థులకు జేఏఎం(జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ మాస్టర్స్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ఐటీ, ఐఐటీ వంటి విద్యాలయాలలో సీట్లు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. జామ్ అనేది అఖిల భారత స్థాయిలో ఐఐటీ, ఎన్ఐటీ లలో పీజీ చేయడానికి అర్హత పరీక్ష అని చెప్పారు. దేశంలో 22 ఐఐటీలు, 32 ఎన్ఐటీ లలో సుమారు 6000 పైనా పీజీ సీట్లున్నాయని వివరించారు. జేఏఎం ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకొని ఐఐటీ, ఎన్ఐటీ లలో పీజీ సీట్లను సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్-ప్రిన్సిపాల్ డా. ఎస్ ఓదెలు కుమార్, డా. రాజేంద్రం, డా. గణేష్, డా. శ్యామల, డా. మాధవి, రాజకుమార్, ఉమాకిరణ్, డా. రవి, ఎల్. రవీందర్, పి. శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, శ్రీనివాస్, మమత, ప్రశాంత్, శ్రీకాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, రమేష్, అనూష, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళనకు గురి కావద్దు



**వేద న్యూస్, చొప్పదండి/గంగాధర :**

చొప్పదండి నియోజకవర్గం లోని రైతులెవ్వరు అధైర్య పడవద్దని, ఆందోళనకు గురి కావద్దని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పిలుపునిచ్చారు. గంగాధర మండలం కురిక్యాల వద్ద యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులను చూసిన ఎమ్మెల్యే కారు దిగి రైతుల వద్దకు వెళ్లారు. రైతులతో స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యూరియా కొరతతో ఇబ్బంది పడుతున్నట్లు, సరిపడా యూరియాను సరఫరా చేసి ఆదుకోవాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని సరిపడా యూరియాను సరఫరా ఇబ్బందులేకుండా ఎమ్మెల్యే భరోసా కల్పించారు. సహకార సంఘం నిర్వాహకులతో మాట్లాడి సొసైటీకి వచ్చిన యూరియా, రైతులకు పంపిణీ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా యూరియా సరఫరా చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

వేద న్యూస్

శుక్రవారం సెప్టెంబర్ 05, 2025

# నిధులు కేటాయించిన ఎంపీ బండి సంజయ్



## – గౌడ కుల సంఘ భవన నిర్మాణానికి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామం కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బోయిని పల్లి మండలం విలాసాగర్ గ్రామ గౌడ కుల సంఘ భవన నిర్మాణానికి ఎంపీ నిధుల నుండి 5 లక్షల రూపాయలు కేటాయించిన సందర్భంగా భూమి పూజ చేయడం జరిగినది. ఈ సందర్భంగా గౌడ కులస్తులు ఎంపీ బండి సంజయ్ కుమార్, కి ధన్యవాదాలు తెలుపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు కుల సంఘ నాయకులు, విలాసాగర్ బిజెపి నాయకులు పసి కంటి వెంకటేష్, , సుంకపాక ప్రభు, సుంకపాక చక్రవర్తి, రేగుల రమేష్, బిజెపి మాజీ మండల ఆధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, బిజెపి సీనియర్ నాయకులు బొంగాని అశోక్ గౌడ్, సారం పెల్లి రాజు, పాలోజి రాజేంద్రప్రసాద్, కొండం శ్రీనివాస్ రెడ్డి,రేగుల సంపత్,, ఆకుల కోటి, గాలి పెల్లి అఖిల్, ఆకుల హరీష్, బూర నరహరి,కొక్కుల అశోక్, మెరుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత రోడ్డు పరిష్కారం ఎప్పుడు..?

- బురద రోడ్డు తో అవస్థలుపడుతున్న వాహనదారులు
- ఎలాంటి ప్రమాదం జరగక ముందే రోడ్డు నిర్మాణం పూర్తి చేయండి



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గరావుపల్లి, దేశాయిపల్లి మధ్యలో కెనాల్ బ్రిడ్జి సమీపాన ఉన్న ఈ గుంతల రోడ్డును నూతన ముగా డాంబర్ రోడ్డు, లేదా సిమెంట్ రోడ్డు నాణ్యతతో కూడిన శాశ్వత రోడ్డు నిర్మాణం చేపడితే ఇక్కడున్న రైతాంగానికి, ద్విచక్ర వాహనదారులకు, భారీ వాహనాలకు, ఇబ్బం దులు తొలిగిపోతాయి. గత పది సంవత్సరాల కాలం నుంచి ప్రభుత్వాలు మారినప్పటికీ ఈ రోడ్డుకు మోక్షం కలగడం లేదు. ఈ రహదారి వెంట భారీ వాహనాలు, బండ లారీలు, స్కూల్ బస్సు, లు, నిత్యం ప్రయాణిస్తాయి. ఈ గుంతల వలన వాహనదారులు,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా మరికొద్ది రోజు ల్లో వర్షాలు వెనుకబడతాయి కాబట్టి రోడ్డు పనులు చేపట్టాలని సిపిఎం పార్టీ , రైతు సంఘం, పక్షాన ఈ ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి, విజ్ఞప్తి చేయడం జరు గుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్,కుడుదుల రాయ మల్లు, గంగాధర మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా అన్నదానం



## – శ్రీ నవ యువ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**వేద న్యూస్, కరీమాబాద్:**

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని శ్రీ నవ యువ చైతన్య యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అన్నారు. గ్రేటర్ వరంగల్ నగరంలోని కరీమాబాద్ రామస్వామి గుడి వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుడికి నిత్యం భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీ నవ యువ చైతన్య యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పలువురు దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కాగా సుమారు 1500 మందికి అన్నదానం చేయడం విశేషం.

# జమ్మికుంట డిగ్రీ కాలేజీలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

- పూర్వ విద్యార్థి బచ్చు భాస్కర్ సహకారంతో..
- రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొ. రాజేందర్ సింగ్



**వేద న్యూస్, జమ్మికుంట:**

విద్యార్థులు ఇష్టపడి బాగా చదువుకోవాలని, భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఎదగాలని రాష్ట్ర కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొ. రాజేందర్ సింగ్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ పారిశ్రామిక వేత్త బచ్చు భాస్కర్ సహకారంతో ప్రిన్సిపాల్ డా. బి రమేష్ అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గురువారం జాయింట్ డైరెక్టర్ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజనం సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులు పీజీ, లా, వంటి ఉన్నత చదువులకు సిద్ధం కావాలని సూచించారు. జేఎన్ యు వంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో సీట్లు సాధించాలని తెలిపారు. ఉన్నత చదువులతో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలు రాయాలని చెప్పారు. సివిల్స్, గ్రూప్ -1 వంటి ఉన్నత ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించాలన్నారు. కళాశాలలోని అధ్యాపకులు విద్యార్థులను పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. జనరల్ స్టడీస్, జనరల్ నాలెడ్జ్, సబ్జెక్టుల పై పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. సివిల్స్, గ్రూప్-1,2, వంటి పరీక్షలపై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిర్వహించిన పూర్వ విద్యార్థి బచ్చు భాస్కర్ ను, కళాశాల ప్రిన్సిపాల్ ను, అధ్యాపకులను అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. ఓదెలు కుమార్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా. కే. రాజేంద్రం, డా.కే. గణేష్, డా. శ్యామల, డా. మాధవి, రాజకుమార్, ఉమాకిరణ్, డా. రవి, ఎల్.రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, సుష్మ, మమత, శ్రీనివాస్, ప్రశాంత్, సాయికుమార్, అరుణ్ రాజ్, రమేష్, అనూష, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్





- తెలంగాణ చారిత్రక కట్టడాలపై కేడెట్స్‌కు వివరణ
- మామునూర్ పోలీస్ శిక్షణ కాలేజీలో మూడో రోజు క్యాంప్

**వేద న్యూస్, వరంగల్:**

ఎన్సీసీ పదో తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో 12 రోజుల జాతీయ సమైక్యత శిబిరం 3వ రోజు క్యాంపు కమాండెంట్ వరంగల్ గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నింబాల్కర్, వీర్ చక్ర పర్యవేక్షణలో కొనసాగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్ ,జార?ండ్ రాష్ట్రాల నుండి 600 మంది క్యాడేట్స్ ఈ సమైక్య శిబిరంలో పాల్గొన్నట్లు, క్యాంపు డిప్యూటీ కమాండెంట్ కల్నల్ ఎస్ఎస్ రామదురై గురువారం తెలిపారు. 3వరోజు వరంగల్ సైన్స్ సెంటర్, వరంగల్ జూ పార్కు ,వరంగల్ భద్రకాళి బండ్, వరంగల్ భద్రకాళి దేవాలయం, వేయి స్తంభాల దేవాలయం ,వరంగల్ పోర్ట్, ప్రెస్ మేనేజ్మెంట్ మీద ప్రత్యేక లెక్చర్ లెఫ్టినెంట్ సంతోషి ఉపన్యాసం అందర్నీ ఆకర్షించింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌లో భాగంగా వివిధ రాష్ట్రాల సంస్కృతులపై వివరిస్తున్నారు. భారత్ ఆర్మీచే నిర్వహించిన 'సర్జికల్ మూవీ' పోలీస్ శిక్షణ కళాశాల ఆడిటోరియంలో ప్రదర్శించారు. ఆయుధాల తో ఫైరింగ్ కాంపిటీషన్ నిర్వహి ంచారు, కల్నల్ ఎస్ఎస్ రామదురై వెల్లడించారు.

**– ఓరుగల్లు చారిత్రక కట్టడాల సందర్శన**

సాయంకాలం స్పోర్ట్స్ కోకో 7 గ్రూప్ప్కు కాంపిటీషన్స్ నిర్వహించామని స్పోర్ట్స్ స్పిరిట్ తో విద్యార్థుల్లో ఉత్సాహం ఉల్లాసాన్ని నింపినట్లు ,మన తెలంగాణ, వరంగల్ సంస్కృతి సంప్రదాయాలు చారిత్రక కట్టడాల గురించి బీహార్ జార?ండ్ ఎన్సిసి క్యాడేట్స్ కు తెలంగాణ ప్రాధాన్యత చారిత్రక కట్టడాలను చూయించినట్లు రామదురై చెప్పారు. క్యాంపు శిక్షణ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారి, క్యాంపు అడ్జెంట్ కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, ఫస్ట్ ఆఫీసర్ దూడల వెంకటేష్ ,క్యాంప్ సుబేదార్ మేజర్ జై రామ్ సింగ్, జె సి ఓ లు కదం, సౌరస్య, సుతార్, సూపరిండెంట్ అరుణ, బిహెచ్ఎం సందీప్, సందీప్ పాటిల్, నిఖిలేష్, కుమారస్వామి, సాజిని, దత్తు సతీష్ ,మహేష్, సంతోషి, రవి ,నిఖిలేష్, దీపక్,రచన, కల్పనా సింగ్,అపురువా, సరిత, కావ్య, గణేష్, అంజి, కమల్ కిషోర్, ట్రైనింగ్ అధికారులు, సంధ్య, కాత్యాయని తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దేశ రాజు పల్లిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**వేద న్యూస్, చొప్పదండి /రామడుగు:**



మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మిక పర్యటన చేశారు. ముందు స్థానిక ప్రైమరీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏడవ తరగతి పిల్లలను గణితంకు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పిల్లలకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోదన చేయాలని పాఠశాలలో అన్ని గదులు ఉపయోగంలోకి తేవాలని సూచన చేశారు. అక్కడే ఉన్న అంగన్ వాడి సెంటర్ తనిఖీ చేశారు. అనంతరం పల్లె దవాఖానకు వెళ్లిన కలెక్టర్ అక్కడికి వచ్చిన పలువురు వృద్ధులతో వైద్య సేవలు అందుతున్నాయా ? అని ఆరా తీసారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన మందులు అందు బాటులో ఉంచుకోవాలన్నారు. బీపి షుగర్ ఉన్నవాళ్ళని గుర్తించి వారికి ఉచిత మందులు అందించాలన్నారు. ఎంపిడిఓ రాజేశ్వరి కలెక్టర్ వెంట ఉన్నారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో రేపు జరగనున్న వినాయక నిమర్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరిశీలించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించి, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073